# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శనివారం-01- నవంబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 153 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## బాధితులకు భరోసా ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

- మొంథా తుఫాన్‌తో 12 జిల్లాలు దెబ్బతిన్నాయని సీఎం రేవంత్ వెల్లడింపు
- వర్షా లు తగ్గిన నేపథ్యంలో పంట నష్టం అంచనా వేయాలని ఆదేశాలు
- వరంగల్ జిల్లాలో వరద బాధితులతో సీఎం రేవంత్ పరామర్శ
- ప్రజాప్రతినిధులతో కలిసి నష్టం అంచనా వేయాలని సూచనలు
- కేంద్ర నిధులు రాబట్టేందుకు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశాలు
- ప్రభుత్వం, కేంద్రం నిధులతో బాధితులకు సహాయం అందిస్తామని హామీ
- శాఖల మధ్య సమన్వయం లేకుంటే నష్టం జరుగుతుందని సీఎం హెచ్చరిక



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మొంథా తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఎవరూ అధైర్యపడొద్దని.. అందర్నీ ఆదుకుంటామని భరోసా కల్పించారు. వర్షాలు తగ్గాయి కాబట్టి పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని అధికారులని ఆదేశించారు. శుక్రవారంవరంగల్ జిల్లాలోని కాపువాడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద బాధితులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. అలాగే, పోతననగర్‌లో ముంపు ప్రాంతాలని పరిశీలించారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. అన్ని నివేదికలు సమీకరించి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టాలని సూచించారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని కేంద్ర ప్రభుత్వం వదిలేస్తే కుదరదని హెచ్చరించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

పూర్తి నివేదికలు వస్తే కేంద్ర ప్రభుత్వానికి పరిహారం కోసం రిక్వెస్ట్ పంపిస్తామని చెప్పుకొచ్చారు.

మిగతా 2లో

## అప్పుడు కేసీఆర్ చేసినట్లే.. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోంది..

- మొంథా తుఫాన్‌తో 12 జిల్లాలు దెబ్బతిన్నాయని సీఎం రేవంత్ వెల్లడింపు
- వర్షాలు తగ్గిన నేపథ్యంలో పంట నష్టం అంచనా వేయాలని ఆదేశాలు
- వరంగల్ జిల్లాలో వరద బాధితులతో సీఎం రేవంత్ పరామర్శ
- ప్రజాప్రతినిధులతో కలిసి నష్టం అంచనా వేయాలని సూచనలు
- కేంద్ర నిధులు రాబట్టేందుకు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశాలు
- ప్రభుత్వం, కేంద్రం నిధులతో బాధితులకు సహాయం అందిస్తామని హామీ
- శాఖల మధ్య సమన్వయం లేకుంటే నష్టం జరుగుతుందని సీఎం హెచ్చరిక



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

దేశంలో ప్రస్తుతం రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి జరుగుతోందని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల ఉత్పత్తిలో 74 శాతం థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా ఉత్పత్తి అవుతోందని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ కేంద్రాల వద్ద 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోనే సోలార్ పంప్ సెట్లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, గృహ అవసరాల కోసం లక్షలాది కుటుంబాలు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసుకుని, విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కనీస మద్దతు ధర (MSP) ను భారీగా పెంచామని, యూరియా వంటి ఎరువుల ధరలు పెరిగినా సబ్సిడీ ధరకే రైతులకు అందిస్తున్నామని తెలిపారు.

**తెలంగాణకు కేంద్రం సహకారం**

తెలంగాణ రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతి ఇచ్చామని, అలాగే 40 వేల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు కేటాయిస్తున్నట్టు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో 20,000 యూనిట్లు మొదటి విడతలో ఇన్‌స్టాల్ చేస్తామని వివరించారు. రామగుండం ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను దశలవారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో రూ.12,000 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించారని, రెండో విడతలో 3800 మెగావాట్ల ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇందులో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం తెలంగాణకే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం మొత్తం విద్యుత్ కొనుగోలు చేయకుండా మూడో వంతు మాత్రమే తీసుకుంటోందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీపీసీ

మిగతా 2లో

## నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం..

- లింగోజిగూడెం గ్రామంలో చిన్నారిపై దారుణం
- చాక్లెట్ ఆశ చూపి చిన్నారిని మోసం చేసే ప్రయత్నం
- తల్లి అప్రమత్తతతో నిందితులు పోలీసుల చెరలోకి
- రసాయన పరిశ్రమలో దినసరి కూలీలుగా పనిచేస్తున్న నిందితులు
- పోలీసులు కేసు నమోదు - పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది

2లో



## కారుకు, బుల్డోజర్‌కు మధ్య పోటీ నడుస్తోంది: కేటీఆర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు . హైదరాబాద్‌లోని పలువురు ఎంఐఎం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు.

నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ అన్నారు. తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ.. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా

మిగతా 2లో

## వానాకాలం పత్తి కొనుగోళ్లు సోమవారం ప్రారంభం

- జిల్లాలో పత్తి కొనుగోలు సెంటర్లు సిద్ధం
- వానాకాలం పత్తి సాగు వివరాలు, దిగుబడి అంచనా
- అతివృష్టి ప్రభావంతో దిగుబడిపై ఆందోళన
- పత్తి సాగు ఖర్చులు, లాభాలపై రైతుల విశ్లేషణ
- మద్దతు ధర పెంపుతో రైతుల్లో ఆశలు
- 'కపాస్ కిసాన్' యాప్ ద్వారా సీసీఐ విక్రయాల సౌలభ్యం
- యాప్ వినియోగంపై రైతులకు అవగాహన అవసరం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

వానాకా లం సీజన్‌కు సంబంధించి పత్తి కొనుగోళ్లు సోమవా రం నుంచి ప్రారంభించనున్నారు. 202526 సంవత్స రానికి సంబంధించి సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)ద్వారా జిల్లాలో పండిన పత్తిని కొనుగోలు చేయనున్నారు. జిల్లాలో మొత్తం 11 సెంటర్లు ఏర్పాటు చేయగా, వాటిలో తాండూరు మండలంలో 4, చెన్నూరులో 6, లక్షెట్టిపేటలో ఒక కేంద్రం ఉన్నాయి.

**వానాకాలం దిగుబడి అంచనా...**

జిల్లా వ్యాప్తంగా వానాకాలం పత్తి సీజన్‌కు సంబం ధించి 1,61,193 ఎకరాల్లో రైతులు పత్తిపంట సాగు చేశారు. ఎకరాకు సగటున 8 క్వింటాళ్ల మేర దిగుబడి వస్తుందని అంచనా వేస్తుండగా, మొత్తంగా 13,33, 811.2 క్వింటాళ్ల పత్తి రైతుల చేతికి వస్తుందని భావి స్తున్నారు. మండలాల వారీగా పత్తి సాగు, దిగుబడి అంచనా ఇలా ఉంది...


**అతివృష్టితో దిగుబడిపై ప్రభావం...**

ఈ ఏడాది కురిసిన అధిక వర్షాలు పత్తి దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు రైతులు దిగాలు చెందుతున్నారు.

మిగతా 2లో

## పోలీసులునక్సల్స్ మధ్య భీకర పోరు

- ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్తత
- 'ఆపరేషన్ కర్రెగుట్టలు'లో భద్రతాబలగాల విస్తృత మోహరింపు
- మావోయిస్టుల మెరుపు దాడులతో ప్రాంతంలో ఆందోళన
- ఎదురుకాల్పుల్లో ఇరువైపులా ప్రాణనష్టం లేనట్లు సమాచారం
- కర్రెగుట్టల్లో ఇంకా 400 మంది మావోయిస్టులు తలదాచుకున్నారనే అనుమానం
- హిడ్మా నేతృత్వంలోని పీఎల్‌జీ దళాల కదలికలపై నిఘా



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఛత్తీస్‌గడ్‌తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో మరోమారు తుపాకీ గర్జించింది. 288 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉండే ఈ గుట్టలు తెలంగాణ ప్రాంతంలో 90 కిలోమీటర్ల పొడవునా ఉన్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఇక్కడ భద్రత బలగాలు తొలుత 'బచావో కర్రెగుట్టలు'.. ఆ తర్వాత 'ఆపరేషన్ కర్రెగుట్టలు' పేరుతో నక్సల్స్ ఏరివేతకు 24 వేల మంది పోలీసులను మోహరించాయి. డ్రోన్లతో గుట్టలను జల్లెడ పట్టాయి. అయితే.. ఆరుగురు పీఎల్‌జీ సభ్యుల(వీరిలో ముగ్గురు మహిళలు) ఎన్‌కౌంటర్ మినహా.. పెద్దగా పురోగతిని సాధించలేకపోయాయి.

మిగతా 2లో

## భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట

- భూదాన్ భూముల కేసులో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టు ఊరట
- సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సస్పెండ్
- భూములు భూదాన్ పరిధిలో లేవని కలెక్టర్ నివేదిక
- నాగారం సర్వే నంబర్లు 194,195 భూములపై వివాదం
- అక్రమ భూస్వాధీనంపై దాఖలైన పిటిషన్‌తో కేసు హైకోర్టు దృష్టిలో

2లో

## భారత్‌పై కన్నెత్తి చూస్తే ఇంట్లోకి చొరబడి దాడి చేస్తాం: ప్రధాని మోదీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి నేడు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. గుజరాత్ కెవాడియాలోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగాయి. పటేల్ భారీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం.

మిగతా 2లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# బాధితులకు భరోసా ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం లేకపోతే నష్టం జరుగుతుందని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.

పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# అప్పుడు కేసీఆర్ చేసినట్లే.. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోంది..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తి చేసిన మొత్తం విద్యుత్‌ను కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

**సోలార్ ప్రాజెక్టులు – పెట్టుబడులు**

ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు పూర్తయ్యాయని, మరో 56 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రామగుండంలో 121 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నైవేలీ కార్పొరేషన్ లిమిటెడ్ (NLC) సంస్థ తెలంగాణలో రూ.10,000 కోట్ల పెట్టుబడులతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించి, ఈ పెట్టుబడులకు సహకరించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ సంవత్సరానికి సగటున 9.8 శాతం పెరుగుతోందని.. 2030 నాటికి రాష్ట్రానికి 33,773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని చెప్పారు. అయితే, రాష్ట్రంలోని డిస్కంలు (విద్యుత్ పంపిణీ సంస్థలు), పవర్ ప్రొడక్షన్ యూనిట్లు తీవ్ర నష్టాల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో కొనసాగుతోందని అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.30,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు.

**సింగరేణి కంపెనీ బకాయిలు**

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి రూ.42,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని కోరారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**

ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రెండేళ్లుగా మైనారిటీలకు అన్యాయం చేసి, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక దృష్ట్యా ఓట్ల కోసం ఆ వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తున్నారని అన్నారు. అజారుద్దీన్‌పై, మైనారిటీలపై ప్రేమ ఉంటే రెండు సంవత్సరాల క్రితం ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగంతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

# వానాకాలం పత్తి కొనుగోళ్లు సోమవారం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

పత్తి సాగు చేసినప్పటి నుంచి పలు దఫాలుగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మొదట్లో భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించి అధిక మొత్తంలో పత్తి చేలు నీట మునిగాయి. మొక్క ఎదిగే దశలో నీటిలో మునగడం వల్ల కొన్ని చోట్ల వాడిపోయిన ష్టం వాటిల్లగా, ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల కారణంగా పత్తి రంగుమారి నాణ్యత కోల్పోవడంతో పాటు దిగుబడి తగ్గుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పెట్టుబడులు కూడా చేతికి వస్తాయో... లేదోనన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. పత్తి సాగు చేసింది మొదలు, పంట చేతికి వచ్చే దాకా ఎకరాకు సగటున రూ. 40వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు కనీసం 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా అన్ని ఖర్చులు పోను రూ. 20వేల చొప్పున మిగిలుతుందని చెబుతున్నారు. అయితే ఏ యేడు అతివృష్టితో దిగుబడిపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురియడంతో మొలక దశలోనే పత్తి పంటకు తీరని నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, సంవత్సరం ఎకరాకు గరిష్టంగా 8 క్వింటాళ్లు కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని, సాగు ఖర్చులు కూడా గిట్టుబాటు కావని చెబుతున్నారు. ఏ యేడు పత్తికి క్వింటాలుకు రూ. 8,110 మద్దతు ధర ప్రకటించారు. గత ఏడాది క్వింటాలు పత్తి మద్దతు ధర రూ. 7521 ఉండగా, ఈ సంవత్సరం అంతకంటే రూ. 589 ఎక్కువగా పెంచారు.



సీసీఐకు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం రూపొందించిన కపాస్ కిసాన్ యాప్‌లో సంబంధిత రైతులు తమ వివరాలు విధిగా నమోదు చేసుకోవాలి. వివరాలు నమోదయ్యాక స్లాట్ బుక్ చేసుకుంటే రైతులకు పత్తి విక్రయం సులువుగా ఉండే అవకాశం ఉంది. జిన్నింగ్ మిల్లుల వెంట రోజుల తరబడి తిరగాల్సిన అవసరం లేకుండా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే చాలా మంది రైతులకు కపాస్ కిసాన్ యాప్‌పై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో ఇప్పటి వరకు ఇంకా వివరాలు నమోదు చేసుకోలేదని సమాచారం. అలాగే స్లాట్ బుకింగ్‌పై కూడా అధికారులు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

# నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం..

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో శుక్రవారం దారుణం చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్‌కి చెందిన ఓ కుటుంబం సమీపంలోని ఓ రసాయన పరిశ్రమలో పనిచేస్తూ స్థానికంగా నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో తండ్రి పరిశ్రమకు వెళ్ళగా.. తల్లి ఇంటి దగ్గరే ఉంది. ఇంటి బయట దుస్తులను శుభ్రం చేస్తుండగా మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు నాలుగేళ్ల చిన్నారికి చాక్లెట్ ఆశ చూపి అత్యాచారయత్నం చేసేందుకు ప్రయత్నించారు. వారు కూడా ఇక్కడ రసాయన పరిశ్రమలో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో



ఇది పసిగట్టిన తల్లి, సమీప వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కారుకు, బుల్డోజర్‌కు మధ్య పోటీ నడుస్తోంది: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని సూచించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కేటీఆర్ కోరారు. ఉప ఎన్నికలో డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. అయితే.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయాలని అన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని ఆయన అభివర్ణించారు. పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.




ప్రజలపై కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ఆయన ధైర్యం చెప్పారు. మీరు ధైర్యం చేయండి.. ఎవరైనా బెదిరిస్తే వారి సంగతి తర్వాత చూద్దామని అన్నారు. ప్రజలకు తాము ఎప్పటికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పనిచేయాలని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు .

# పోలీసులు నక్సల్స్ మధ్య భీకర పోరు

(మొదటి పేజీ తరువాయి)

ఆపరేషన్ సిందూర్ సమయంలో ఛత్తీస్‌గఢ్‌లోని కేంద్ర బలగాలు దేశ సరిహద్దులకు వెళ్లాయి. దీంతో.. ఉన్నఫళంగా ఆపరేషన్ కర్రెగుట్టలకు బ్రేక్ పడింది. ఆ తర్వాత ఛత్తీస్‌గఢ్ బలగాలు సైతం అబూజ్‌మఢ్‌పైనే ఎక్కువగా ఫోకస్ చేశాయి. కర్రెగుట్టల్లో 30కి పైగా భారీ కొండలు ఉండగా.. అప్పట్లో భద్రతాబలగాలు నీలం కొండ(సరాయ్), దోబే కొండలు, ఆలుబాకల్లో మూడు బేస్ క్యాంపులను ఏర్పాటు చేశాయి. వెయ్యి మంది మావోయిస్టులు తలదాచుకున్న ఓ కలుగును గుర్తించాయి. అంతకు మించితే.. పెద్దగా పురోగతి సాధించింది లేదు.

శుక్రవారం ఉదయం భద్రతాబలగాల బేస్ క్యాంపులపై మావోయిస్టులు మెరుపు దాడులు చేసినట్లు సమాచారం. ‘‘కేంద్ర బలగాలు కొత్త క్యాంపును ఏర్పాటు చేసే క్రమంలో కర్రెగుట్టల్లోకి వెళ్లాయి. ఆ సమయంలో మావోయిస్టులు కాల్పులు జరిపారు. దానికి ప్రతిగా భద్రతాబలగాలు ఎదురు కాల్పులకు దిగాయి. సుమారు గంట పాటు కాల్పులు కొనసాగాయి. ఇరువైపులా ప్రాణనష్టం జరిగిన దాఖలాలు కనిపించడం లేదు’’ అని ఓ అధికారి ‘సాక్షి డిజిటల్’కు వివరించారు.



**ఇంకా 400 మంది మావోయిస్టులు?**


తాజా ఘటనతో కర్రెగుట్టల్లో ఇంకా 400 మంది దాకా మావోయిస్టులు తలదాచుకుని ఉంటారని కేంద్ర బలగాలు భావిస్తున్నాయి. గతంలో జరిగిన ఎన్‌కౌంటర్ల సందర్భంలోనూ పీఎల్‌జీ దళ కమాండర్లు మృతిచెందారని, ఇప్పుడు కూడా హిడ్మా నేతృత్వంలోని పీఎల్‌జీ ఒకటో బెటాలియన్ దళానికి చెందిన మావోయిస్టులు కర్రెగుట్టల్లోని కొండల్లో తలదాచుకుని ఉంటారని అభిప్రాయపడుతున్నాయి. తాజా ఘటనతో పోలీసులు కూంబింగ్‌ను ముమ్మరం చేశారు. అయితే.. మోంథా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలతో కర్రెగుట్టల్లో నడక కష్టంగా మారిందని, బురద, ఊబులతో ప్రమాదం పొంచి ఉందని బలగాలు భావిస్తున్నాయి. కూంబింగ్ మార్గాల్లో విష సర్పాలు కనిపిస్తున్నట్లు చెబుతున్నాయి. దాంతో.. డ్రోన్ల సాయంతో కూంబింగ్‌కు సన్నాహాలు చేస్తున్నాయి.

# భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. అక్టోబర్ 17వ తేదీన సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ శుక్రవారం సస్పెండ్ చేసింది. నాగారం సర్వే నంబర్ 194, 195ల్లోని బ్యూరోక్రాట్స్ భూములను నిషేధిత జాబితాలో ఉంచాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది.

ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో బ్యూరోక్రాట్స్ ఆపిల్ చేశారు. ఈ నేపథ్యంలో ఆధారాలను పరిశీలించిన తర్వాత డివిజన్ బెంచ్ తీర్పు వెల్లడించింది. అవి భూదాన్ భూములు కానప్పుడు నిషేధిత జాబితాలో ఎందుకు ఉండాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఐఏఎస్, ఐపీఎస్‌లకు సర్వే నంబర్ 194,195 లోనివి పట్టా భూములేనని జిల్లా కలెక్టర్ రిపోర్ట్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181,182, 194, 195లలో గల భూదాన్ భూములను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతరులు అక్రమంగా పొందారంటూ ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమాలపై విచారణ జరపాలంటూ బిర్ల మల్లేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ వ్యవహారం గత కొద్ది కాలంగా హైకోర్టులో విచారణ జరుగుతోంది.



# లాభాలకు బ్రేక్.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

శుక్రవారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 465.75 పాయింట్లు లేదా 0.55 శాతం నష్టంతో.. 83,938.71 వద్ద, నిఫ్టీ 155.75 పాయింట్లు లేదా 0.60 శాతం నష్టంతో 25,722.10 వద్ద నిలిచాయి.




ఫైనోటెక్స్ కెమికల్, లాంకోర్ హోల్డింగ్స్, యూరోటెక్స్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్‌పోర్ట్స్, ముఫిన్ గ్రీన్ ఫైనాన్స్, ది గ్రోబ్ టీ కంపెనీ లిమిటెడ్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరాయి. క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్, నిరాజ్ ఇస్పాత్ ఇండస్ట్రీస్, బంధన్ బ్యాంక్, నెల్కాస్ట్, మాన్ అల్యూమినియం లిమిటెడ్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలోకి చేరాయి.



# నూతన దంపతులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ నాయకులు

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం నగరంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఎన్ఎస్పి జై ఈ సందీప్ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు నూతన దంపతులను ఆశీర్వదించినా చింతకాని బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ , కొంగర రాము వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావుకు శుభాకాంక్షలు

**సత్తుపల్లి, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** స్థానిక సింగరేణి సంస్థ కిష్టారం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు అడిషనల్ జనరల్ మేనేజర్‌గా ప్రమోషన్ పొందిన సందర్భంగా స్థానిక కిష్టారం ఓసి ప్రాంగణంలో ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ హాజరై, నరసింహారావును పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ప్రగతికి వెన్నెముకగా నిలిచే కార్మిక వర్గానికి మెరుగైన ప్రయోజనాలు కల్పిస్తూ, ఉత్పత్తి-ఉత్పాదకత లక్ష్యాల సాధనలో నరసింహారావు స్ఫూర్తిదాయక విజయాలు సాధించి మంచి పేరు, ప్రఖ్యాతలు సంపాదించారని తెలిపారు. కిష్టారం ఓసి అధికారులు, ఉద్యోగుల సమన్వయంతో ఉత్పత్తి లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అలాగే సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి పై అధికారులతో నిరంతరం చర్చలు జరిపి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్, రామారావు (ఫిట్ సెక్రటరీ, జె.వి.ఆర్ ఓసి), నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ, జె.వి.ఆర్ సి.హెచ్.పి), జె.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ఖాజా మొయినుద్దీన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, అఫ్రోజ్, నాయకులు రషీద్, పొట్టి కిరణ్, రాజు, శ్రీధర్, రాజ్‌కుమార్, శుక్రు, రాంబాబు, శ్రీనివాస్, రాజేష్, రమేష్, అశోక్, హమీద్, బాజీ పాషా తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి నుంచి రైలు సదుపాయాల పెంపుకు డిమాండ్

**డీఆర్ఎం సంతోష్ కుమార్ వర్మను కలిసి వినతిపత్రం సమర్పించిన ట్రావెలర్స్ అసోసియేషన్**

**మల్కాజిగిరి, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** సబ్‌ర్బన్ ట్రైన్ అండ్ బస్ ట్రావెల్లర్స్ అసోసియేషన్ మల్కాజిగిరి డెలిగేషన్ శుక్రవారం హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైల్వే ప్రయాణికుల సౌకర్యాల విస్తరణ, స్టేషన్ అభివృద్ధి అంశాలపై పలు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. అసోసియేషన్ ప్రధానంగా మల్కాజిగిరి లోకేషన్ వ్యూహాత్మకంగా ఉన్నప్పటికీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు తగిన ప్రాధాన్యం లభించడంలేదని, అన్ని ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఇక్కడ ఆపేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది.మల్కాజిగిరి-సికింద్రాబాద్-కాచిగూడ మధ్య ప్రయాణికులు భారీగా అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్నప్పటికీ సదుపాయాలు తగిన విధంగా లేవని వర్గాలు పేర్కొన్నారు.అదేవిధంగా ఇటీవల నిర్మాణం పూర్తయిన రాధాకృష్ణ నగర్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించి, నిజామాబాద్ వైపు వెళ్తున్న రైళ్లకు స్టాప్ కల్పించాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఇది ఆ పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు.తుంగభద్రా ఎక్స్‌ప్రెస్‌ను వారంలో మూడు రోజులు మల్కాజిగిరి నుంచే నడపాలని, ప్రజలు తరుచూ విజ్ఞప్తి చేస్తున్న నేపథ్యంలో ఈ రూట్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాగా విశాఖపట్నం-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌ను గుంటకల్ వరకు పొడిగించడం ద్వారా దక్షిణ రూట్ ప్రయాణికులకు కూడా సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.మల్కాజిగిరి మీదుగా చర్లపల్లి-లింగంపల్లి, ఫలక్‌నుమా/నాంపల్లి మార్గాలలో ఎంఎంటీఎస్ రైళ్లను నడపాలని, ఐటీ కారిడార్ సహా వాణిజ్య కేంద్రాలకు పలువురు ఉద్యోగులు మల్కాజిగిరి నుండి ప్రయాణిస్తున్న నేపథ్యంలో ఈ సేవలు అత్యవసరం అన్నారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా మల్కాజిగిరి స్టేషన్‌లో మరిన్ని ప్లాట్‌ఫారమ్‌లు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ హాల్ వంటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా డీఆర్ఎం సంతోష్ కుమార్ వర్మను జడ్ఆర్‌యూసీసీ సభ్యుడు నూర్, డీఆర్‌యూసీసీ సభ్యుడు పి.భరద్వాజ్, స్టేషన్ సాధన సమితి అధ్యక్షుడు మురళీ కృష్ణ శాలువా కప్పి సత్కరించారు. రైల్వే అధికారులు ఆ సమస్యలపై సముచిత పరిశీలన చేసి, త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# అడుగు తడబడకుండా...! చిన్న పాదాలకు పెద్ద అండ...!!





**పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్ల పంపిణీ**

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు;** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల చదువు ప్రయాణానికి అండగా నిలుస్తున్నారు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదులాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బూట్ల పంపిణీ చేపట్టారు. పల్లె బాలల అడుగు తడబడకుండా... ముళ్లు, రాళ్లు గుచ్చుకోకుండా... చదువు దారిలో ముందుకు సాగాలనే సదుద్దేశ్యంతో ఈ సాయం మంత్రి పొంగులేటి తన సొంత పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్, సురేష్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, ఏటుకూరి సుధాకర్, అంబటి సుబ్బారావు, కందుకూరి వెంకట నారాయణ, మెండె వెంకటేష్ యాదవ్, గౌస్, వెంకట రమణ, శ్రీదేవి, దివ్య, బోయిన సంగయ్య, వెంపటి సురేష్, శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, శేషు రెడ్డి, సురేష్ రెడ్డి, విజయలక్ష్మి, రాజు, వెంకటేష్, బోయిన సాయి, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ మోతకు రైతులకు భారీగా ఆర్థిక నష్టం.!





**నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని సిపిఎం డిమాండ్.**

**సత్తుపల్లి, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** మొంథా తుఫాన్ ప్రభావంతో సత్తుపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరి, పత్తి, మొక్కజొన్న, మిరప తదితర పంటలు కూలిపోవడంతో రైతులు భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ బృందం క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించింది.

సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి నేతృత్వంలో బృందం పలు పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. తుఫాన్ ప్రభావంతో పంటలు నేలమట్టమయ్యాయని, రైతులు పూర్తిగా నష్టపోయారని వారు తెలిపారు. రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, పట్టణ కార్యదర్శి కోలేకపోవు సర్వేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రైతులకు ఉచిత పంట బీమా కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే ఆ హామీ మాటలకే పరిమితమైంది. మొంథా తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి. ప్రతి ఎకరాకు కనీసం రూ.40 వేలు నష్టపరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రైతుల కష్టాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలి అని సిపిఎం నాయకులు మండిపడ్డారు.

మండల వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే పంట నష్టంపై సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, రావుల రాజబాబు, కోలేకపోవు సర్వేశ్వరరావు, భాస్కర్, రాము, వెంకటేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీకగా రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలు





- **సిబ్బందితో ప్రతిజ్ఞ చేసిన అధికారులు.**
- **విద్యార్థులకు బహుమతులు.**

**సత్తుపల్లి, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలను బి.గంగారం 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన బెటాలియన్ అదనపు కమాండెంట్ ఎ.అంజయ్య సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ పటేల్ గారి జీవితం ప్రతి భారతీయుడికి ప్రేరణనిచ్చేదిగా ఉందన్నారు. దేశ సమగ్రత, జాతి ఏకత కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. అటువంటి మహనీయుని ఆశయాలను మన జీవితంలో ఆచరణలో పెట్టి, దేశ ఏకతా, అఖండత కై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ ఎ.అంజయ్య సిబ్బందితో కలిసి రాష్ట్రీయ ఏకతా ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పోలీసు అమరవీరుల వారోత్సవంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థుల మధ్య వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సహాయ కమాండెంట్లు ఎస్.ఎస్. శ్రీధర్ రాజా, ఎస్.డి.రంగారెడ్డి, బెటాలియన్ అధికారులు, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కీసర-రాంపల్లి పరిధిలో నేడు విద్యుత్ నిలిపివేత



**కీసర, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు)**

కీసర, రాంపల్లి: ఫీడర్ నిర్వహణ, పీఎంఐ పనులు, డిసి పనులు మరియు కొత్త విద్యుత్ సేవల కల్పన కారణంగా ఇవాళ కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు కీసర ఏఈ మురలి కృష్ణ తెలిపారు.ఉదయం 10:00 గంటల నుండి వరుసగా వివిధ సబ్‌స్టేషన్ల నుండి ఫీడర్లకు విద్యుత్ నిలిపివేయబడనుంది. ఉదయం 10:00 నుండి 10:30 గంటల వరకు యాద్గారపల్లి సబ్‌స్టేషన్‌లోని 11 కె.వి చీర్యాల్ ఫీడర్ పరిధిలో చీర్యాల్ గ్రామం, టీపీఎఫ్ పుష్పా నగర్, ఎస్ఎల్ఎన్ ఎన్క్లేవ్, ఎం.ఎల్.ఆర్ కాలనీ, గణేష్ టౌన్‌షిప్, సాయి నగర్, ఈడెన్ గార్డెన్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ నిలుస్తుంది.ఉదయం 11:00 నుండి 11:30 గంటల వరకు కీసర సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కె.వి చీర్యాల్ లక్ష్మీ ఫీడర్ ద్వారా కుందన్‌పల్లి గ్రామం, వికలాంగుల కాలనీ, గోదుమకుంట, ఏజీఎల్ సేవల ప్రాంతాలకు విద్యుత్ నిలిపివేయబడుతుంది. ఇదే సమయానికి రాంపల్లి సబ్‌స్టేషన్‌లోని ఆర్ఎల్ నగర్ ఫీడర్ పరిధిలో ఆర్ఎల్ నగర్, ప్రగతి నగర్, శేషాద్రి నగర్, లయన్స్ క్లబ్ ఆసుపత్రి, భరత్ నగర్ ప్రాంతాల్లో కూడా విద్యుత్ నిలుస్తుంది.మధ్యాహ్నం 12:00 నుండి 12:30 వరకు రాంపల్లి దయారా సబ్‌స్టేషన్‌లోని 11 కె.వి కరీంగూడ ఏజీఎల్ ఫీడర్ పరిధిలో జాఫర్‌గూడ, తుర్కా దయారా, బాల వికాస్, దయారా గ్రామ ప్రాంతాల్లో విద్యుత్ నిలుస్తుంది.తదుపరి మధ్యాహ్నం 1:00 నుండి 1:30 వరకు రాంపల్లి రామాలయం ఫీడర్ పరిధిలో రాంపల్లి గ్రామం, పాత గ్రామం, సాయిబాబా నగర్, విఎస్‌టి కాలనీ, సిరి ఎన్క్లేవ్, ఎల్ఎస్ఆర్ మెడోస్ వంటి ప్రాంతాలకు సరఫరా నిలిపివేయబడుతుంది.మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు రాంపల్లి సబ్‌స్టేషన్ లోని కాలనీ ఫీడర్ పరిధిలో ఆర్టిసి కాలనీ, కృష్ణ రెడ్డి నగర్, ఎల్మోట్ కాలనీ, పీఎన్ఆర్ కాలనీ, మధుర నగర్, ఓయూ కాలనీ తదితర కాలనీలలో విద్యుత్ అందుబాటులో ఉండదు.పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వెంటనే విద్యుత్ సరఫరా మామూలు స్థితికి వచ్చేలా చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని అసౌకర్యానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# చేయని నేరానికి శిక్షపడిన వారికి నష్టపరిహారం

- సుప్రీం పరిశీలన అభినందనీయం
- న్యాయవాది రవి రాజ్ రాథోడ్



**కీసర, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు) :** చేయని నేరాలకు శిక్షను అనుభవించిన నిర్దోషులకు నష్టపరిహారం చెల్లించే అంశాన్ని సుప్రీం కోర్టు పరిశీలించడం అభినందనీయం అని ఎన్‌బిఎంఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది రవి రాజ్ రాథోడ్ తెలిపారు. శుక్రవారం కీసరలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య సంక్షేమ రాజ్యమైన భారతదేశంలో ప్రతి పౌరుడికి గౌరవంగా, స్వేచ్ఛగా జీవించే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. తప్పు చేయని వారికి శిక్ష పడితే అది వ్యక్తిగత స్వేచ్ఛ, గౌరవం, మానవ హక్కులపై ఘోరమైన దాడి అవుతుందని అన్నారు.దేశంలో ఎప్పుడైనా పౌరులకు నష్టం, అవమానం, అన్యాయం జరిగితే న్యాయం పొందేందుకు, నష్టపరిహారం పొందేందుకు చట్టపరమైన వ్యవస్థలు ఉన్నప్పటికీ, వాటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రాథోడ్ తెలిపారు. సుప్రీం కోర్టు ఈ దిశగా ముందడుగు వేయడం దేశ న్యాయవ్యవస్థ పరిరక్షణలో కీలక మైలురాయిగా అభివర్ణించారు.



# రూ.8.80 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీకారం

- స్వర్ణరాజ్ శివమణి

**కాప్రా, అక్టోబర్ 31(తెలంగాణ ముచ్చట్లు):** కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి శుక్రవారం సింధూర్ కాలనీ, భాస్కర్‌రావు నగర్‌లలో రూ.8.80 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ (యుజిడి) పైప్‌లైన్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ, కాలనీ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం యుజిడి పనులను ప్రారంభించామని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా నిధులు మంజూరు చేస్తోందని, ప్రజా సేవ పట్ల తన నిబద్ధతకు ప్రభుత్వ సహకారం మరింత బలం ఇస్తోందన్నారు.కాలనీల రెసిడెంట్ల వెల్ఫేర్‌అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి నిజమైన ప్రజానాయకుడిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆయనకు పూర్తి మద్దతుగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణయాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి.పవన్ కుమార్, రిజ్వాన్ ఖాన్, సురేందర్ రెడ్డి, మనోజ్ కుమార్, సత్తి రెడ్డి పాల్గొన్నారు.




# ఘనంగా రాష్ట్రీయ ఐక్యత దినోత్సవం

- సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు నివాళి

**నేరేడ్‌మెట్, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో రాష్ట్రీయ ఐక్యత దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ పటేల్ చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. తరువాత పోలీసు అధికారులతో కలిసి ఏకతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, భౌగోళిక సమగ్రత, సామాజిక సౌహార్దం కోసం కట్టుబడి పనిచేయాలనే సంకల్పంతో అధికారులు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, “సర్దార్ పటేల్ నాయకత్వం, దేశభక్తి అనన్యం. విడివిడిగా ఉన్న సంస్థానాలను ఒకే దేశంగా కలిపి నిజమైన ఐక్య భారతదేశానికి పునాది వేశారు. ఆయన చూపిన సమగ్రత మార్గం ప్రతి పౌరుడు, ప్రతి పోలీసులు అనుసరించాల్సిందే” అన్నారు. పటేల్ ఆలోచనలు, పరిపాలనా తీరు, ప్రజాసేవా భావం యువతకు ఆదర్శం కావాలని సూచించారు.దేశ శాంతి భద్రత కాపాడటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేయాలని అధికారులను ఉద్బోధించారు. సమాజంలో విభజనకారక శక్తులను ఎదుర్కోవడంలో ప్రజలతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ ఎస్బీ జి. నరసింహారెడ్డి, ఏసీపీలు, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు ఐక్యతా దినోత్సవం సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




# పారదర్శకంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలి

ఆర్టీసీ విజిలెన్స్ అవగాహన సదస్సులో ఖమ్మం డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు;** పారదర్శకంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని ఖమ్మం డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ అన్నారు. ఖమ్మం ఆర్టీసీ డిపో మెయిన్ గేట్ సెక్యూరిటీ బ్రాంచ్ నందు విజిలెన్స్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ మాట్లాడుతూ... టీజీఎస్ఆర్టీసీ ఎండి, విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ వారి ఆదేశానుసారం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవగాహన సదస్సు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విజిలెన్స్ అవగాహన సదస్సులో భాగంగా సంస్థ ఉద్యోగులు లంచం ఇవ్వడం గానీ తీసుకోవడం గానీ నేరమన్నారు. నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహించడం, నిజాయితీ, నిబద్ధత కలిగిన సంస్కృతిని పెంపొందించడం, పారదర్శకత, బాధ్యత, న్యాయసమానత ఆధారంగా పనిచేస్తున్న సంస్థ పాలనకు కట్టుబడి ఉంటామని, ఫిర్యాదుల పరిష్కారం, విజిల్ బ్లోయర్ విధాన ఏర్పాటు తదితర అంశాలపై డిపో మేనేజర్ శివప్రసాద్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇదేవిధంగా కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ వద్ద సెక్యూరిటీ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ కోటాజి ఆధ్వర్యంలో సంస్థ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వి. గౌతమి, ఎం.ఎఫ్ ఎం. ప్రవీణ్ కుమార్, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ కంచె భాస్కర్, కానిస్టేబుల్ ఎస్.కె సలీం, 50మంది ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# చెదిరిన ఛాంబర్ - కుదరని రాజ'కీయం'

- సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్- ఖమ్మం

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం నగర వ్యాపార సమూహంతో కూడి వ్యాపార వేత్తల సమస్యలకు వేదిక గా వర్తకసంఘం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుంది. అయితే రాజకీయంలో క్రియా శీలకంగా ఉండే వ్యక్తులు సంఘం లో పనిచేస్తున్నప్పుడు వారు ఉన్న రాజకీయపార్టీ ప్రభావితం చేయడం సహజం. కాని ఈ సారి ఛాంబర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పలానా పార్టీకి సంబంధిత వ్యక్తులు అని చెప్పుకొనే పరిస్థితి లేకపోవడం విచిత్రం. అధికార పార్టీ సైతం నాయకులు ఫలనా వారు మావారు అని చెప్పుకొనే సహసం చేయడంలేదు. దీనికి గల బలమైన కారణాలు ఏమిటి..? మంత్రి తుమ్మల స్వయంగా ఈ ఎన్నికలు నాకు సంబంధం లేదు అని ,నాపేరు ఎవరైనా ఈ ఎన్నికల్లో వాడుకుంటే చర్యలు తప్పవు అని ప్రెస్ నోట్ ద్వారా చెప్పడం ఛాంబర్ ఎన్నికలను ఏస్థాయికి తీసుకుని వెళ్ళాయో అర్థం చేసుకొనవచ్చు. రాజకీయ పార్టీలు సైతం ముఖ్యంగా అధికార పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటం వెనుక దారితీసిన పరిస్థితులను ఒక సారి విశ్లేషిద్దాం.....

ఛాంబర్ ఎన్నికల్లో ప్రధాన అభ్యర్థులుగా పోటీ చేసింది ముగ్గురు. ఒకరు మేళ్ళ చెరువు వెంకటేశ్వర్లు, రెండు కురివెళ్ళ ప్రవీణ్, మూడు కొదుమూరి. మధుసూదన్ రావు( మధు).మధు రెండు పర్యాయాలు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందగా ,మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు ఛాంబర్ లో పనిచేసిన అనుభవం ఉంది. కురివెళ్ళ ప్రవీణ్ మొదటి సారి గా పోటీ చేస్తున్నారు.

ఇంతవరకు బాగానే ఉన్నా ఇదంతా సాదారణ అంశంగా చెప్పుకొనేలా లేకండా రాజకీయ రంగు పులుముకొంది. ఇది ఖమ్మం నియోజకవర్గంలో ప్రదానమైన ఎన్నిక నగర ప్రముఖులు ఉన్న ఛాంబర్ ఎన్నిక లైనప్పటికి చివరకు తుమ్మలగారు ఈ ఎన్నికలు నాకు సంభందం లేదు అని చెప్పుకొనే పరిస్థితి దాపురించింది. ఎందుకంటే తనచుట్టూ ఉన్న వారు తలోదారిలో తుమ్మల పరిధి దాటి ఈ ఎన్నికల్లో సొంత నిర్ణయం తీసుకొనడం ప్రధాన కారణం. సంపన్నులతో కూడిన ప్రదాన కులం ఆర్యవైశ్యకమ్యునిటి చేతిలో ఛాంబర్ ఉంటూ వస్తుంది.ఆర్థిక లావాదేవీలు తమ వ్యాపారాలు లాభనష్టాలకు ఇతరుల జోక్యం లేకుండా వారి సమస్యల పరిష్కారానికి ఛాంబర్ ప్రధాన వేదికగా ఉంటు అవసరం వచ్చినప్పుడు అధికారంలో ఉన్న వారితో అనుసందానంగా పని చేస్తూ ఉంటు వ్యాపార సమస్యలను పరిష్కారం చేసుకొనటం ఆనవాయితీగా వస్తోంది. అయితే గత ఎన్నికల సమయంలో మేళ్ళచెరువు వెంకటేశ్వర్లుగారు , కురివెళ్ళ ప్రవీణ్ గారు తుమ్మలను ఓడించడానికి తీవ్రంగా ప్రయత్నం చేశారు. ఇప్పుడు పోటీచేస్తున్న ఈ ఇరువురి వెంట తుమ్మల ప్రదాన అనుచరులు చేరడం తుమ్మలకు రుచించటం లేదు. తుమ్మల కొరకు గాంధీ చౌక్ లో ఎన్నికల సమయంలో ధైర్యంగా తన సర్వంఒడ్డి పనిచేసిన తుమ్మల విధేయుడు కొదుమూరు మధుని ఓడించడానికి తుమ్మల అనుచరులు, వీరవిధేయులు పనిచేస్తు సొంతనిర్ణయాలతో మసులుకొనడం తుమ్మలను ఇరకాటంలో నెట్టింది. సమస్యను పరిష్కరిం వలిసిన తుమ్మల తనయుడు తన తండ్రిని ఓడించిన శత్రువులతో మీరు మద్దతుగా తిరగం ఏమిటి అని వారిని అనకపోగా కొదుమూరి మధు కి అనుకూలంగా మధు గెలుపుకు కావలిసి పరిస్థితులను చక్కదిద్ధక పోవడం శోచనీయం. వ్యసాయ మార్కెట్ తో పాటు ఇతరవ్యాపార రంగంలో సంబందాలతో నగరంలో పేరుండి తుమ్మల ప్రధాన అనుచరులుగా చలామణి అవుతున్న కొందరు గాంధి చౌక్ ను ఒక అడ్డాగా చేసుకొని పనిచేస్తున్నారు. ఆర్థిక లావాదేవీలు తో తుమ్మల తనయుడిని ప్రభావితం చేసి రాజకీయాలు చేస్తున్నట్టుగా గాంధీ చౌక్ గుసగుసలు వినిపిస్తున్నాయి. భవిషత్ రాజకీయ ప్రణాలికలు లేకపోవడం, 2028 అసెంబ్లీ ఎన్నికలకు ముందస్తు వ్యూహాలను రచించకుండా ఎన్నికల సమయంలో కుల సంఘాలు కావాలి, ఇలాంటి అప్పుడు కుల సంఘాలకు మేము దూరం అనడం, ఎవరి ఇష్టానుసారం వారిని వదిలేయడం వలన భవిషత్ రాజకీయ పరిణామాలు మన చేతిలో ఎలా ఉంటాయి అని కార్యకర్తలు వాపోతున్నారు. తుమ్మలకి పేదల సమస్యల పరిష్కారానికి పరిష్కార వారధి,వేదిక లేకుండా ఉంది.తుమ్మల తనయుడు అప్పుడు అప్పుడు క్యాంపు కార్యాలయం నకు వస్తున్నా అనుచర గళం సందడి , ప్రచార ఆర్భాటం తప్ప పేదవాడి కి నేరుగా పరిష్కారం దొరకడం లేదు.ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారం ఏమేరకు పూర్తి అయ్యాయో ఆ వార్డు కౌన్సిలర్ కూడా తెలియడం లేదు. బాబు చుట్టు భజనపరులు ఎక్కువమంది చేరి ఖమ్మం పట్టణ వాట్సాప్ ప్రచారం తప్ప పేదవాడికి ఒరిగేది ఏమి లేదు అనే భావన నగరంలో ఉంది.తుమ్మల నేరుగా పరివేక్షణ చేయకపోతే ఖమ్మం పట్టణం తుమ్మల చేజారిపోతుంది అనే మాటలు నాయకుల నోట అధికంగా వినిపిస్తుంది. నాయకులు ఇలా అనుకోటానికి మరో కారణం ఉంది. తుమ్మల అభివృద్ధి పక్కన పెడుతున్న నాయకులు తుమ్మలను నమ్ముకొని ఉంటే ఎవరికి ఏమిచేశారు అనే గుసగుసలు తుమ్మలకు తీవ్ర నష్టం చేస్తుంది. సెంట్రల్ బ్యాంక్ ఆశించి ఖర్చు చేసుకుంటే నాకు దక్కింది ఏది,జూబ్లీ క్లబ్ ఆశించి ముందుకు వెళ్ళితే నాకేమి చేశారు. గ్రంధాలయం, సుడా,భద్రాచలం, పట్టణ ప్రముఖ దేవాలయం కమిటీలు, రెండు సంవత్సరాలు గా ఖాళీగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటి, వీరిని నమ్ముకొని పని చేస్తే చివరు దక్కిందేమిటి,ఛాంబర్ ఎన్నికలు వస్తే నమ్ముకున్న వారికి పనిచేయరా.... అని తుమ్మల అనుచరులు సమావేశం అయి మాట్లాడుకొన్నట్లుగా తెలుస్తోంది ఈ కారణంగా తుమ్మల అభివృద్ధి మంత్రం ప్రక్కకు వెళ్ళుతుంది.ఇట్టి విషయాలు గ్రౌండ్ లెవల్ లో పలు అంశాలు తుమ్మలగారి దృష్టి కి తీసుకెళ్ళటానికి పలు మార్లు ప్రయత్నం చేసినా అవకాశం దొరకలేదని, మాట్లాడటానికి గండుగులపల్లి వెళ్ళిన లాభం లేకపోయంది అని వాపోయారు. ఒక వేళ్ళ ఏకారణంచేతనైనా మధు ఓడితే తుమ్మల అనుచరులు ఓడించారు అనే అపకీర్తి తుమ్మల మూటకట్టుకుంటారు. ఛాంబర్ ఎన్నికలు దీనితర్వత పరిణామాలు భవిషత్ రాజకీయాలు చక్కదిద్దటానికి తుమ్మలకు ఉపకరిస్తుంది అని ఆశిద్దాం.ఇకపై తుమ్మల గారు ఖమ్మం నియోజకవర్గంలో ప్రజల సమస్యలను స్వయంగా పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుకొంటున్నారు







# అకాల వర్షంతో అపార నష్టం చేతికొచ్చిన పంట కళ్ళ ముందే నేలపాలు

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వేడుకలు

**ఖమ్మం బ్యూరో , అక్టోబర్ 30, తెలంగాణ ముచ్చట్లు;** మొంథా భారీ తుఫాన్ కారణంగా బుధవారం తెల్లవారుజామున నుండి కురుస్తున్న ఎడతెరిపి లేకుండా వానలకు ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలంలో రైతులు కుదేలవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి తుఫాను కారణంగా నీటిపాలు కావడంతో కన్నీరు మున్నీరుగా తమ విలపిస్తున్నారు. ముఖ్యంగా పత్తి పంట చేతికి రావడంతో కురుస్తున్న వర్షాలకు మొలక ఎత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి వర్షం కారణంగా నేత మరణంతో రైతుల కోసం అంత ఇంత కాదని చెప్పాలి తుఫాన్ చాలా వేగంగా వహించి మండల రైతులను పెద్ద మొత్తంలో ఊబిలోకి నెట్టింది భారీ వర్షాల కారణంగా జనం జీవితాలను దెబ్బతీస్తూ పల్లె ప్రాంతాల్లో విస్తృతంగా పంట పొలాలను నాశనం చేసింది వరి పత్తి మిరప పంటలు తుఫాన్ తో పాటు గాలి వర్షం ముప్పుతో కిందపడిపోవడం వలన రైతులకు భారీగా హార్దిక నష్టం కలిగింది.ఈ సందర్భంగా రైతులు మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని తల్లాడకు చెందిన రైతులు మాట్లాడుతూ.. భారీ తుఫాన్ కారణంగా పంట నష్టపోయామని రైతులు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ముక్త కంఠంతో కోరుతున్నారు. చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో వ్యవసాయ సాగుకు వేలాది రూపాయలు అప్పు తెచ్చి సాగు చేశామని వడ్డీ మందం కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# పోతినేని నిజం తెలుసుకొని మాట్లాడాలి

- హత్య రాజకీయాలకు కాంగ్రెస్ దూరం
- సామినేని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి
- హత్యను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు;** సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని, హత్య రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం చింతకానిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు మాజీ సర్పంచ్, సిపిఎం నాయకులు సామినేని రామారావు హత్య అత్యంత దురదృష్టకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. హత్య చేసిన వారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి హత్య రాజకీయాలు తెలియని తేజ ప్రజల అభివృద్ధికి కృషి చేయడమే తెలుసునని సిపిఎం పార్టీని విమర్శించారు. సిపిఎం పార్టీ తన ఉలికి కోసమే హత్య రాజకీయాలను కాంగ్రెస్ పార్టీకి పూయాలని చూడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. నిజాలు బయటికి వచ్చిన తర్వాత పోతినేని చేసిన ఆరోపణ ఎలా సరిదిద్దుకుంటారో మండల ప్రజలు గమనిస్తున్నారన్నారు. హత్య జరిగిన విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విచారణ చేపట్టి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీపై సిపిఎం నాయకులు చేసిన ఆరోపణను మండల పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలాంటి ఆరోపాలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్య జరిగినప్పుడు సంయమనం పాటించాలని ,నిజా నిజాలు తెలిసిన తర్వాత స్పందించి మాట్లాడాలి గాని హత్య రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి పూయాలని చూడ్డం ఏమిటని నాయకులను ప్రశ్నించారు. ఇప్పటికీ సామినేని రామారావు హత్య పట్ల మండల కాంగ్రెస్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాతర్లపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా శేషగిరిరావు, పార్టీ మండల నాయకులు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపి, ఓర్సు వీరభద్రం, బందెల నాగార్జున, తూము కోటేశ్వరరావు, చట్టు వెంకటేశ్వర్లు, ఇటుకరాల లెనిన్, చాట్ల చంద్రం, తిరుపతి యాదయ్య, తాళ్లూరు బాలాజీ, షేక్ బాషా, కాకర్ల బాబు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు, నిరాశ్రయులైన కుటుంబం



**వేలేరు,అక్టోబర్31(తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండల కేంద్రంలో మొన్న కురిసిన భారీ వర్షాల ప్రభావంతో ఏనుట్ల చంద్రకళ, వీరన్న దంపతులకు చెందిన పెంకుటిల్లు పూర్తిగా కూలిపోయింది. ఒక్కసారిగా నివాసం కోల్పోయిన ఈ కుటుంబం ప్రస్తుతం బంధువుల ఇంట్లో తాత్కాలికంగా తలదాచుకుంటోంది.గతంలో “ఇదిరమ్మ ఇళ్లు” పథకానికి దరఖాస్తు చేసినప్పటికీ, ఇంతవరకు ఇల్లు మంజూరు కాలేదని బాధితురాలు చంద్రకళ తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకు ఇల్లు కేటాయించి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గ్రామస్థులు కూడా ఈ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరుతున్నారు.

# ఉప్పరపల్లె రహదారి తెగిపోవడంతో నిలిచిపోయిన రాకపోకలు



**వేలేరు,అక్టోబర్31(తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలంలోని ఉప్పరపల్లె గ్రామానికి వెళ్లే రహదారి మొన్న కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతింది. రహదారి ఒకభాగం తెగిపోవడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా గ్రామం చేరుకునే మార్గం లేకపోవడం స్థానికులను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏక్తా దివస్ సందర్భంగా కుషాయిగూడ–నేరేడ్‌మెట్‌లో 2కె రన్







**కుషాయిగూడ, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్ వేడుకల్లో భాగంగా, శుక్రవారం కుషాయిగూడ-నేరేడ్‌మెట్ పరిధిలో 2కె రన్ నిర్వహించారు. రాధిక ఎక్స్ రోడ్ నుంచి నేరేడ్‌మెట్ ఎక్స్ రోడ్ వరకు జరిగిన ఈ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులు, పోలీసులు, స్థానికులు సహా సుమారు 500 మంది పాల్గొన్నారు.ఈకార్యక్రమానికి కుషాయిగూడ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి నాయకత్వం వహించారు. ఆయన మాట్లాడుతూ, దేశ సమైక్యత, జాతీయ ఐక్యత కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో దేశభక్తి, సామాజిక ఐక్యతను పెంపొందించడమే ఏక్తా దివస్ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ ఎల్. భాస్కర్ రెడ్డి, డి. వెంకటేశ్వర్లు, నేరేడ్‌మెట్ ఎస్‌హెచ్‌ఓ పి. సందీప్ కుమార్, సబ్‌ఇన్‌స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, వెంకన్న, శ్రీను, సాయిలు, సతీష్, విజయ్ పాల్గొన్నారు.ప్రత్యేక అతిథులుగా అథ్లెట్ నందిని అగసర, గాయని సాహితీ పాల్గొని యువతకు ప్రేరణనిచ్చారు. రన్ అనంతరం జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం ఉత్సాహంగా, విజయవంతంగా ముగిసింది.





# సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు;** ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. లాకారం ట్యాంక్ బండ్ నుండి కెఎంసి స్పోర్ట్స్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు. యువత, ప్రజలు, వాకార్స్ అసోసియేషన్, సీనియర్ సిటీజన్స్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలి అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి విజయ బాబు, ఏసీపీలు రమణమూర్తి, సుశీల్ సింగ్, నర్సయ్య, డాక్టర్ ప్రదీప్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# అమరవీరుల స్మరణగా క్యాండిల్ ర్యాలీ

**ఏఎస్ రావు నగర్, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఏఎస్ రావు నగర్ పరిధిలో భావోద్వేగపూరిత క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలు, విద్యార్థులు, పోలీసు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ ఎస్ రావు నగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుండి ఏఎస్ రావు నగర్ ఎక్స్ రోడ్ వరకు క్యాండిల్ ర్యాలీ సాగింది. సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమైన ఈ ర్యాలీకి స్థానికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సుమారు 150 మంది చేతుల్లో కెండిల్స్ పట్టుకొని, “జైహింద్”, “అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం” అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, దేశ భద్రత కోసం త్యాగం చేసిన అమరవీరుల ధైర్యసాహసాలను తరతరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ కుటుంబాల పట్ల అందరూ గౌరవ భావం కలిగి ఉండాలని, వారి సేవలను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ర్యాలీలో పోలీసులు, హోం గార్డులు, సివిల్ సొసైటీ ప్రతినిధులు, యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి

**వనపర్తి,అక్టోబర్31 తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి జిల్లాకు చెందిన ప్రముఖ దంపతులు బుద్దల సునిత - జయపాల్ రెడ్డి దంపతుల ప్రథమ పుత్రిక బుద్దల కావ్య వివాహం భూషిత్ రెడ్డితో శుక్రవారం హైదరాబాద్‌లోని కర్మన్ ఘట్ వంగా అనంత రెడ్డి గార్డెన్ లో వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా రాజకీయ, సామాజిక రంగ ప్రముఖులతో పాటు సన్నిహిత బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి సతీమణి శారదతో కలిసి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. నూతన దంపతులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, సుభిక్షంగా సాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు బుద్దల కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి, వివాహ వేడుక ఏర్పాట్లు ఎంతో అద్భుతంగా నిర్వహించారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో మణిగిల్ల తిరుపతి రెడ్డి, వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి (బాబు రెడ్డి), కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



## సన్ రైజ్ సంస్థ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో వస్తువుల పంపిణీ ..

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 30, తెలంగాణ ముచ్చట్లు;** బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, సిలివేరు రామకృష్ణ రెబ్బవరం ల సహకారం తో బోనకల్ మండలం పెద్ద బీరవల్లి గ్రామంలో మూడు అంగన్వాడీ కేంద్రాల్లో బేబీ చైర్స్, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కుర్చీలు, నీళ్ళ క్యాన్లు, టేబుల్లు, పిల్లలకు పలకలు, బ్యాగులను సుమారు ఇరవై ఐదు వేల రూపాయల విలువైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, సభ్యులు కిరణ్ బాబు, ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

**మల్కాజిగిరి, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** దేశ ఐక్యత కర్త, భారత సమగ్రతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు మల్కాజిగిరి పటేల్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రామచంద్రరావు, "చిన్నచిన్న రాజ్యాలుగా ఉన్న దేశాన్ని ఒక్కడే మహా భారత్‌గా మార్చిన నాయకుడు సర్దార్ పటేల్. హైదరాబాద్ రాష్ట్రం, తెలంగాణను భారతదేశంలో కలిపే చారిత్రాత్మక నిర్ణయం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనం. తెలంగాణ హైదరాబాద్ ప్రజలకు నిజమైన భారతీయతను అందించిన నాయకుడు పటేల్" అని తెలిపారు.పటేల్ జయంతి సందర్భంగా బషీర్బాగ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి పటేల్‌నగర్ వరకు 'రన్ ఫర్ యూనిటీ' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని అన్నారు.

ఈకార్యక్రమంలో శ్రీ శ్రవణ్, కార్పొరేటర్ ప్రీతం రామకృష్ణ, ఆనంద్ గౌడ్, బాలచందర్ గౌడ్, నాగరాజ్, శ.లక్ష్మణ్, లవకుమార్, వెంకట్ కిషోర్, అనిల్, ధనరాజ్, బీజేవైఎం నాయకులు చందు, భరత్‌తోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక వాసులు పాల్గొన్నారు.





## పాతర్ల పాడు గ్రామంలో సిపిఎం నేత సామినేని రామారావు దారుణ హత్య...

- మార్నింగ్ వాక్ చేస్తుండగా కాపు కాసి చంపేసిన దుండగులు....
- రాష్ట్ర కమిటీ సభ్యుడిగా తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా సామినేని రామారావు సేవలు..
- హంతకులు ఎవరైనా చట్టప్రకారం శిక్షిస్తాం: భట్టి

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్ల పాడు గ్రామంలో దారుణం జరిగింది. సిపిఎం సీనియర్ నేత సామినేని రామారావుని శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత కిరాతంగా హత్య చేశారు. ఇంట్లో మార్నింగ్ వాక్ చేస్తుండగా కత్తులతో పొడిచి, గొంతు కోసి చంపేశారు. సామినేని రామారావు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, తెలంగాణ రైతు సంఘం మాజీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోనే గుండాలు అత్యంత కిరాతకంగా కాపు కాసి హత్య చేశారని సిపిఎం ఆరోపించింది. సామినేని రామారావు హత్యను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జగ్గుల జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. హంతకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మృతదేహాన్ని ఖమ్మం సిపి సునీల్ దత్ తదితరులు సందర్శించారు..

# మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన





### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు;** రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ అమరవీరులో వారోత్సవాల్లో భాగంగా ఖమ్మం రూరల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 1,500 మందిపైగా దాతల నుంచి రక్తం సేకరించారు.. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారని, ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. తలసేమియా రోగులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరం అవుతుందని, అందు కోసమే అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాట చేసినట్లు తెలిపారు .ఈ శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఖమ్మం రూరల్, ముదిగొండ, కూసుమంచి, నేలకొండపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ లు మురళి, రాజు, సంజీవ్, సాగర్, ఎస్ ఐ సంతోష్, పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు..





- మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ..
- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు ప్రజలు..

**ఖమ్మం బ్యూరో,అక్టోబర్31, తెలంగాణ ముచ్చట్లు;** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మూక మామిడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీర్ల అంకమ్మ తల్లి, పోతురాజు సింహ వాహన, ఆలయ శిఖర, ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. బుధు గురు శుక్ర వారాలలో ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవోపేతముగా జరిగినట్లుగా ఆలయ యాజమాన్యం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మహోత్సవాల సందర్భంగా మూడు రోజులపాటు వేద పారాయణం, బింబశుద్ధి, గోపూజ, యాగశాల ప్రవేశము, గణపతి పూజా, ప్రతిష్టా సంకల్పం, పుణ్యహావాచనము, పంచగవ్య ప్రాశన, మార్జన, దీక్షాధారణ, అఖండ స్థాపన, రక్షాబంధనము సర్వతోభద్ర మండపారాధన, నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగం, వేదపారాయణం, మృత్సంగ్రహణం, అంకురారోపణము, అగ్నిప్రతిష్ఠాపన, అగ్నిమథనము, ఆవరణహోమం, మూర్తి హోమము, మూలమంత్ర హోమాలు, నిరాజన మహా మంత్ర పుష్పములు, గవ్యాంత పూజలు, మార్జనలు, గ్రామ ప్రదక్షిణ, గ్రామ బలిహరణ, వాస్తు పూజ, వాస్తు బలి, వాస్తు హోమము, పర్యగ్నీకరణము, రక్షణ ధారణ, జలాధివాసం, క్షీరాధివాసం, పంచామృతాధివాసం, నీరాజన మంత్రపుష్పం, ధాన్యాధివాసం, శాంతి కుంభస్థాపన, వేదికార్చన, యాగశాలార్చన, కళాహోమాలు, శాంతి, దిశాతత్యామ, సంధాన, అంగప్రత్యంగ హోమాలు, పంచశయ్యాధివాసము, వస్త్రపుష్పాధివాసము, చతుర్వేద స్వస్తి నీరాజన మంత్ర పుష్పము, గవ్యాంత పూజలు, మార్జనలు, వేద పూజ, రత్నన్యాసము, నవపాషాణ స్థాపనం, యంత్ర బింబ ప్రతిష్ట ప్రాయశ్చిత హోమాలు, మహాపూర్ణాహుతి, జీవన్యాసము, ప్రాణ ప్రతిష్టా, కుంభాభిషేకము, ప్రథమ దర్శనం, గోదృష్టి, పండిత మహదాశీర్వచనము, అవబృద చక్రస్థానము, కంకణ విమోచనము, పండిత సత్కారాలు, నీరాజన మంత్రపుష్పాలు తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రతిష్టా కార్యక్రమానికి పల్నాటి వీరాచార పీఠాధిపతులు శ్రీశ్రీ పిడుగు తరుణ్ చెన్న కేశ హాజరయ్యారు. ఆయన స్వహస్తాలతో ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ మూడు రోజులు అమ్మ వారి సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు బ్రహ్మ శ్రీ కొదమ సింహం భరద్వాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.





# సర్దార్ పటేల్ సేవలను స్మరించిన సాయిస్ఫూర్తి విద్యార్థులు

ఐక్యతతోనే దేశ బలం
**దాసరి ప్రభాకర్ రెడ్డి**

**సత్తుపల్లి, అక్టోబర్ 31(తెలంగాణ ముచ్చట్లు):** బి గంగారం గ్రామంలో సాయిస్ఫూర్తి స్వయంప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అన్ని ఇంజనీరింగ్ శాఖలు, వాణిజ్య నిర్వహణ, డిప్లొమా విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల కార్యదర్శి, ప్రతినిధి దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా రాజ్యాలను ఏకీకృత భారతదేశంగా మలచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. 2014లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. దేశ పురోగతి దాని ఐక్యతపైనే ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు సమైక్యతా భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రధానాచార్యురాలు వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ, జాతీయ ఐక్యతా దినోత్సవం భారతీయులందరికీ ఐక్యత, వైవిధ్యం, దేశభక్తి పట్ల అవగాహన కలిగించే రోజు అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు కల్లూరు విభాగ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఐక్యతా పరుగు'లో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. హెటెరో ఔషధ పరిశ్రమల అధినేత, పారిశ్రామికవేత్త, రాజ్యసభ సభ్యుడు, సాయిస్ఫూర్తి కళాశాల అధ్యక్షుడు బండి పార్థసారథి రెడ్డి, అలాగే విపాసన విద్యా ట్రస్టు సభ్యురాలు బండి అన్విద వర్చువల్ ద్వారా పాల్గొని కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హెటెరో ఔషధ శాస్త్రాల సంస్థ ప్రిన్సిపాల్ కొండా రవికుమార్, కళాశాల ఉప ప్రధానాచార్యుడు, కంప్యూటర్ శాఖాధ్యక్షుడు షేక్ యాకూబ్, జాతీయ సేవా పథకం అధికారి బలుసుపాటి సీతారాములు, వాణిజ్య నిర్వహణ విభాగాధ్యక్షుడు డియాన్ వి.కృష్ణారెడ్డి, అన్ని శాఖల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఎం నేత దారుణ హత్య

### మాజీ ఎంపీ నామ ఖండన

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు హత్యకు గురికావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.ప్రశాంతంగా ఉంటున్న ఖమ్మం లో హత్య రాజకీయాలు సరికావు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజం కాని, వాటిని హింసతో ఎదుర్కోవడం ప్రమాదకరం అని నామ పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను త్వరితగతిన పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. రామారావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.





# సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బీజేపీ ర్యాలీ

- పెద్దమందడి మండల బిజెపి మాజీ అధ్యక్షుడు రమేష్

**వనపర్తి,అక్టోబర్31(తెలంగాణ ముచ్చట్లు):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి బీజేపీ మాజీ మండలాధ్యక్షులు రమేష్ పాల్గొని సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాల అర్పించి నివాళులు అర్పించారు. ర్యాలీలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై సర్దార్ నినాదాలతో ఊరంతా మార్మోగించారు. రమేష్ మాట్లాడుతూ — సర్దార్ పటేల్ దేశ ఐక్యతకు ప్రతీక అని, ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత కోసం పటేల్ చేసిన త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.

# ఆస్తి కోసం కుటుంబాన్నే హతమార్చిన నిందితుడికి జీవిత ఖైదు

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 31, తెలంగాణ ముచ్చట్లు;** ఆస్తి కోసం కుటుంబాన్నే హతమార్చిన నిందుతుడు పిట్టల వెంకటేశ్వర్లు కు జీవిత ఖైదు శిక్ష విదిస్తూ సత్తుపల్లిలో గౌరవనీయులైన ఏవి ఏ డీజే ఎం.శ్రీనివాస్ రావు తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే... తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లుకి తల్లి పిచ్చమ్మతో పాటు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. జల్సాలకు అలవాటు పడిన వెంకటేశ్వర్లు రెండేళ్ల కిందట మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని కట్టుకున్న భార్య పిట్టల దుర్గను హత్య చేశాడు. ఈ కేసులో కొంతకాలం జైలు జీవితం గడిపి ఆ తరువాత బెయిల్‌పై బైటికి వచ్చాడు. దుర్గ మరణాంతరం గోపాలపేటలోని నానమ్మ పిట్టల పిచ్చమ్మ వద్దే ఆమె మనవరాళ్లు నీరజ, ఝాన్సీ ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్రమంలో కన్నతల్లి నివాసం ఉంటున్న ఇంటిపై వెంకటేశ్వర్లుకు కన్నుపడింది. తన కొడుకు నేర ప్రవృత్తి గు రించి తెలిసిన పిచ్చమ్మ ఇద్దరు మనవరాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచనలో పడింది. దీంతో తన పేరిట ఉన్న ఆస్తిని తన మనమరాళ్ళ పేరు మీ ద మార్చాలని నిర్ణయించుకుంది. తల్లిపై కక్ష పెంచుకొని హత్యకు ప్రణాళిక రచించి 17.05.2024 న ముగ్గురుని హతమార్చాడు.

కేసు విచారణ అధికారి
ఎన్. సాగర్ (సర్కిల్-ఇన్‌స్పెక్టర్)
అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్
ఎస్కే.అబ్దుల్ బాషా
అనుసంధాన అధికారులు -
కె.శ్రీకాంత్
ఎస్సై డి.నాగేశ్వరరావు హెచ్ సి
సి డి ఓ ఎస్ బి. హరిదాస్
హెచ్‌సి చెన్నారావు
మరళీకృష్ణ లను పోలీస్ కమిషనర్
సునీల్ దత్ అభినందించారు.



# పోలీసు ఉద్యోగం సవాళ్లతో కూడుకున్నది సుధీర్ బాబు

- పదవీ విరమణ పొందిన ఐదుగురు సబ్‌ఇన్స్పెక్టర్లకు ఘన సన్మానం

**రాచకొండ, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** పోలీసు ఉద్యోగం అత్యంత సవాళ్లతో కూడుకున్నదని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో సేవలందించి పదవీ విరమణ పొందిన ఐదుగురు సబ్ ఇన్స్పెక్టర్లను శుక్రవారం రాచకొండ పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ధైర్యంగా ఎదుర్కొంటూ క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసిన ఈ అధికారులు పోలీసు వ్యవస్థకు ఆదర్శమన్నారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ఆరోగ్యంగా, ప్రశాంతంగా గడపాలని సూచించారు. పెన్షన్, ఇతర ఆర్థిక ప్రయోజనాలు వేగంగా అందేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పదవీ విరమణ పొందిన సిబ్బందిలో మహిపాల్ రెడ్డి (ఉప్పల్ ట్రాఫిక్), రవీంద్ర రెడ్డి, లాలయ్య (పోలీస్ కంట్రోల్ రూమ్), రాజేశ్వర్ (హయత్‌నగర్), ఆనంద్ నాయక్ (యాదగిరిగుట్ట) ఉన్నారు.ఈకార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, అడిషనల్ డీసీపీ శివకుమార్, సీసీఆర్బీ ఏసీపీ రమేష్, సిఏఓ పుష్ప రాజ్, ఏఏఓ అశోక్ రెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి, కోఆపరేటివ్ డైరెక్టర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో వేలేరు పెద్ద చెరువు కట్ట,అధికారులు పరిశీలన





**వేలేరు,అక్టోబర్30(తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న పెద్ద చెరువు ప్రమాదకర స్థితికి చేరుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు నిండుకుండలా మారింది. వరద నీరు పెద్ద ఎత్తున చేరడంతో కట్టకు సొరుకు ఏర్పడి, రోజురోజుకూ ప్రమాద స్థాయి పెరుగుతోంది. కట్ట దెబ్బతింటే సమీప గ్రామాలకు తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వేలేరు తహసీల్దార్ కోమి నేతృత్వంలో అధికారులు చెరువును సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో ప్రజలు, స్థానిక నాయకులు, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షా లతో రైతులు నష్టపోయారు, వెంటనే ఆర్థిక సాయం ప్రకటించాలి





- రైతు పంట నీట మునిగితే ప్రభుత్వం మాత్రం మౌనం
- ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

**ఎల్కతుర్తి,అక్టోబర్31(తెలంగాణ ముచ్చట్లు):** ఎల్కతుర్తి మండల వ్యాప్తంగా కురిసిన అకాల భారీ వర్షాల ప్రభావంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం ప్రకటించాలని ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు.

"రైతు పంటను కోయడానికి సిద్ధమయ్యాడు. కానీ ప్రభుత్వం మాత్రం రైతు బాధను కళ్లెదురుగా చూసి మౌనంగా ఉంది. ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా తెరవడం, మిల్లర్లను ముందుగానే అలర్ట్ చేయకపోవడం వల్ల పంట నీటిలో పాడైపోయింది. వర్షం కురిసేలోపే రైతు కన్నీళ్లు కురిశాయి," అని ఆవేదన వ్యక్తం చేశారు.రుణమాఫీ పేరుతో ప్రభుత్వం రైతులను మోసగించిందని, ఫసల్ బీమా పథకంపై అవగాహన లేకపోవడం వల్ల రైతులు మరింత నష్టపోయారని ఆయన విమర్శించారు. "బస్తాకు నాలుగు కిలోల కటింగ్ పెట్టి రైతులను అప్పుల బాట పట్టిస్తోంది ఈ ప్రజా ప్రభుత్వం. రైతు సంక్షేమం గురించి ఒక్క క్షణం కూడా ఆలోచించని ప్రభుత్వం ఇది," అని మండిపడ్డారు. "'రైతే రాజు' అన్న నినాదం ఇప్పుడు సభల స్టేజ్‌ల్లో వినిపించే మాట మాత్రమే అయిపోయింది. పంట మునుగుతుందో లేదో పట్టించుకునే అధికారులే లేరు. కాలువలు సక్రమంగా నిర్వహించి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదు. ఇదేనా రైతు ప్రభుత్వం?" అని ప్రశ్నించారు శ్రీకాంత్ యాదవ్. మండలంలో ఐకేపీ సెంటర్ల స్థలాలు ఇప్పటి వరకు కేటాయించకపోవడం, నష్టపరిహార సర్వేలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. "పంటలు మునిగిపోయాయి, రైతు కష్టం మట్టిలో కలిసిపోయింది — కానీ అధికారుల హృదయాలు మాత్రం రాతిలా గట్టిపడ్డాయి. బాధ్యతను కేంద్రంపై నెట్టడం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు కోసం రాజకీయాలను పక్కన పెట్టాల్సిన సమయం వచ్చిందని, వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు ఆర్థిక సాయం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనాగని కిష్టయ్య, మూష్క వెంకటేష్, ఆడపు శ్రీవర్ధన్, పెరుగు మధు, చిదురల వెంకటేష్, పుట్ట కనకయ్య, సాంబశివరెడ్డి, శ్యాంసింగ్, చదిరం రాకేష్, కోడం రమేష్, రమణ చారి, ఉడుత సూర్యనారాయణ, విద్యాసాగర్, పోగుల కార్తీక్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలకు నివాళి ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**కుషాయిగూడ, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు తల్లూరి ఎక్స్ రోడ్ వద్ద ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ప్రజలలో ట్రాఫిక్ భద్రతపై చైతన్యం కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు చిన్న వ్యాపారులు, పండ్ల దుకాణదారులు, ప్రయాణికులకు రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ అవసరం, సిగ్నల్ నియమాలు పాటించడం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఏర్పడే ప్రమాదాలపై వివరంగా సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ ఉల్లంఘనల వల్ల ప్రాణ నష్టం, కుటుంబాలపై పడే ప్రభావాలపై అవగాహన కల్పించారు. అలాగే పోలీస్ అమరవీరులు ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన సందర్భాలను గుర్తుచేసి, వారి సేవల అంకితభావానికి నమస్సుమాంజలి అర్పించారు. ప్రజలు పోలీసులు చేసిన త్యాగాలకు సంఘీభావం ప్రకటిస్తూ కార్యక్రమంలో భాగం కావడం విశేషం.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, స్థానిక చిన్న వ్యాపారులు, పండ్ల వ్యాపారులు, ప్రయాణికులు పాల్గొన్నారు. పోలీసు అధికారులు రోడ్డు భద్రత ప్రతి వ్యక్తి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు.




# జవహర్‌నగర్ పోలీస్ ఆధ్వర్యంలో '2 కె. రన్ ఫర్ యూనిటీ'

## పోలీస్ స్మారక వారోత్సవాల్లో భాగంగా ఏక్తాదివస్

**జవహర్‌నగర్, అక్టోబర్ 31 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ జిల్లా: కప్రా మండలం, పోలీస్ స్మారక వారోత్సవాలు, ఏక్తా దివస్ సందర్భంగా జవహర్ నగర్ మున్సిపాలిటీ పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం 2 కి 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. రాధిక నుంచి సాకేత్ రోడ్ వరకు వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ఒకే రన్ లో పాల్గొన్నారు.




దేశ ఏకత్వం, సమగ్రతకు గుర్తుగా నిర్వహించిన ఈ కార్యక్రమం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్, మల్కాజిగిరి జోనల్ డీసీపీ ఆదేశాల మేరకు జరిగింది. ఈ సందర్భంగా ప్రజల రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# భారత్‌పై కన్నెత్తి చూస్తే ఇంట్లోకి చొరబడి దాడి చేస్తాం: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)




పరేడ్‌ను ప్రారంభించి జాతీయ ఏకతా ప్రతిజ్ఞను చేయించారాయన. అంతకు ముందు.. తన ఎక్స్ ఖాతాలో ఆయన ఒక పోస్ట్ ఉంచారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశం నివాళులు అర్పిస్తోంది. ఆయన భారత ఏకతకు ప్రేరణగా నిలిచారు. ఆయన చూపిన మార్గంలో దేశాన్ని బలంగా, స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దే సంకల్పాన్ని మళ్లీ గుర్తుచేసుకుంటున్నాం అని సందేశం ఉంచారు.

స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద జరిగిన పరేడ్‌లో వివిధ దళాల గౌరవ వందనాన్ని ప్రధాని మోదీ స్వీకరించారు. ఫ్లాగ్ మార్చ్, CAPF, పోలీస్, NCC, బ్యాండ్ బృందాలు, గుర్రాలు, ఒంటెలు, శునకాలతో కూడిన మౌంటెడ్ యూనిట్లు ఈ పరేడ్‌లో పాల్గొన్నాయి. మహిళా బలగాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చివరగా ఎయిర్ షో నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో ఈ పరేడ్‌ను నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.

మోదీ మాట్లాడుతూ.. .దేశ సమగ్రత, ఐక్యత మనందరికీ చాలా ముఖ్యమైనది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ విస్మరించింది. కానీ మా ప్రభుత్వం వల్లభాయ్ పటేల్ ఆశయాలను నెరవేరుస్తోంది. కశ్మీర్ సమస్యను కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. ఆర్టికల్ 370 ని తొలగించి కశ్మీర్ ను భారత్ అభివృద్ధిలో భాగం చేశాం. భారత్ సరిహద్దులలో జనాభాను మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ దీనిపై చర్యలు తీసుకోకుండా కళ్ళు మూసుకుంది. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అంతర్గత భద్రతను గాలికి వదిలేసింది. భారత్ పై కన్నెత్తి చూస్తే ఇంట్లోకి చొరబడి దాడి చేస్తాం. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్ సహా ఉగ్రవాదులందరికీ భారత్ సత్తా తెలిసి వచ్చింది. అర్బన్ నక్సలైట్లు, వారికి మద్దతు ఇచ్చే వారిని వదిలిపెట్టం . భారత్ అంతర్గత భద్రతకు నక్సలైట్లు ముప్పుగా మారారు. దేశానికి ముప్పు ఏర్పడితే ప్రతి ఒక్కరికి భద్రత ప్రమాదంలో పడుతుంది'' అని అన్నారు.

# కోటి ఉద్యోగాల హామీ.. బీహార్ ఎన్డీయే మేనిఫెస్టో రిలీజ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార ఎన్డీయే కూటమి మేనిఫెస్టో విడుదల చేసింది. కోటి ఉద్యోగాల హామీతో పాటు కోటి మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యంగా అందులో ప్రకటించుకుంది. శుక్రవారం పాట్నాలోని మౌర్య హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్డీయే జాయింట్ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం నితీశ్‌కుమార్‌తో పాటు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మిత్ర పక్షాల నేతలు పాల్గొన్నారు.

బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్‌కు సరిగ్గా వారం ఉంది(నవంబర్ 6న). ఈలోపు.. నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (NDA) వికసిత్ బీహార్ కోసం సంకల్ప పత్ర పేరిట ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. వలస కార్మికుల సంఖ్య అధికంగా ఉన్న రాష్ట్రంలో కోటి ఉద్యోగాల హామీ కీలక ప్రకటనగా మారే అవకాశం కల్పిస్తోంది. అలాగే.. మహిళా సాధికారత పేరిట లక్షపతి దీదీల హామీపైనా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు.. అధికారంలోకి మళ్లీ వస్తే, నైపుణ్య గణాంక సర్వే నిర్వహిస్తామని హామీ చేర్చింది.

యువతకు కోటి ఉద్యోగాల హామీ
కోటి మంది మహిళలను లక్షాధికారుల్నిచేసే లక్ష్యంతో లక్‌పతీ దీదీ
ప్రతి జిల్లాలో కర్మాగార నిర్మాణం
రైతులకు భరోసా పెంపు(రూ.6 వేల నుంచి రూ.9 వేలకు పెంపు)
మత్స్యకారుల సాయం డబుల్(రూ.9వేలు)
వ్యవసాయ మౌలిక సదుపాయాల్లో లక్ష కోట్ల పెటటుబడి
ఎస్సీ విద్యార్థులకు రూ.2 వేల సాయం
పాఠశాలలు పునరుద్ధరించడానికి నిధుల కేటాయింపు
టు పీజీ దాకా ఉచిత విద్య హామీ
స్కిల్ సెంటర్ల ఏర్పాటు
లైన్ల విస్తరణ, అభివృద్ధి ప్రాజెక్టులు
10 కొత్త పారిశ్రామిక పార్కుల నిర్మాణం.. ఇలా ఉన్నాయి

ఇప్పటికే.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. బీహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా సమక్షంలో మేనిఫెస్టోను విడుదల చేశారు. అందులో..

రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది.

# ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించాలని ఖర్గే డిమాండ్



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పై నిషేధం విధించాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరోసారి డిమాండ్ చేశారు. అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకుండా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఒకసారి నిషేధం విధించారని ఆయన వాదించారు. శుక్రవారంనాడిక్కడ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కువగా శాంతిభద్రతల పరిస్థితి తలెత్తడానికి బీజేపీఆర్ఎస్ఎస్ కారణమని తాను భావిస్తున్నట్టు చెప్పారు. పటేల్ హయాంలో నిషేధం విధిస్తే 2024లో బీజేపీ ప్రభుత్వం ఆ నిషేధాన్ని ఎత్తివేసిందని, ఇప్పుడు మళ్లీ ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించాలని అన్నారు. కశ్మీర్ మొత్తాన్ని దేశంలో కలపాలని సర్దార్ పటేల్ కోరుకున్నారని, అందుకు అప్పటి ప్రధాని నెహ్రూ నిరాకరించారని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేసిన క్రమంలో ఖర్గే తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

సర్దార్ పటేల్ అప్పట్లో జన్‌సంఘ్ పార్టీ సంస్థాపక అధ్యక్షుడు, ఆర్ఎస్ఎస్ నేత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి రాసిన లేఖను ఖర్గే ప్రస్తావిస్తూ, మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన పరిస్థితిని ఆర్ఎస్ఎస్ సృష్టించిందని ఆ లేఖలో పటేల్ పేర్కొన్నట్టు తెలిపారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ మధ్య విభేదాలున్నట్టు చిత్రిస్తూ బీజేపీ చరిత్రను వక్రీకరించిందని ఖర్గే తప్పుపట్టారు. అయితే నెహ్రూ, పటేల్ మధ్య చక్కటి సంబంధాలు ఉండేవని, ఇద్దరూ ఒకరినొకరు ప్రశంసించుకునే వారని తెలిపారు.

అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతి అయితే, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి అని, వీరిద్దరూ గొప్ప నేతలని ఖర్గే కొనియాడారు. పటేల్ ఉక్కు మనిషి అయితే, ఇందిరాగాంధీ ఉక్కు మహిళ అని, ఇద్దరూ దేశానికి ఎంతో సేవ చేశారని, దేశ ఐక్యతకు పాటుపడ్డారని అన్నారు. 'ఇది కాంగ్రెస్ చరిత్ర... కాంగ్రెస్ కంట్రిబ్యూషన్' అని ఖర్గే పేర్కొన్నారు.

**కాంగ్రెస్ నయవంచన.. బీజేపీ**

ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ వెంటనే స్పందించింది. కాంగ్రెస్ పార్టీ పటేల్ పేరును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని తప్పుపట్టింది. పటేల్ వారసత్వాన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడు ఆర్ఎస్ఎస్‌పై దాడికి ఆయన పేరును వాడుకుంటోందని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. 'ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు. ఇండియన్ నాజీ కాంగ్రెస్. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా ఆర్ఎస్ఎస్‌పై నిషేధాన్ని కోర్టు ఎత్తివేసింది. ఆర్ఎస్ఎస్ రాజకీయేతర సంస్థ అని, ఆ సంస్థ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పాల్గొనవచ్చని కోర్టు చెప్పింది. ఇది సహించలేని కాంగ్రెస్ పార్టీ.. పీఎఫ్ఐ, ఎస్‌డీపీఐ, ఎంఐఎంలకు బాసటగా ఉంటూ దేశ సంక్షేమం కోసం పాటుపడుతున్న ఆర్ఎస్ఎస్‌పై విషం చిమ్ముతోంది' అని ఆయన అన్నారు.

# సూడాన్‌లో నరమేధం



సూడాన్‌లోని ఉత్తర దార్ఫుర్ ప్రాంతంలో ఉన్న ఎల్-ఫషేర్ నగరంలో ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్(ఆర్ఎస్ఎఫ్) మూకలు రక్తపు టేరులు పారిస్తున్నాయి. నగరంలోకి ఆదివారం ప్రవేశించిన ఈ బలగాలు వేలాది మంది పౌరులను నిర్బంధంలోకి తీసుకున్నాయి. వారిలో కనీసం 1,500 మందిని చంపినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. నగరంలోని సౌదీ ఆస్పత్రిని దిగ్బంధించి, మరో 460 మందిని బలి తీసుకున్నట్లు సమాచారం.

భయకంపితులైన జనం ప్రాణాలరచేత బట్టుకుని పలాయనమవుతున్నారు. వారిని కూడా ఆర్ఎస్ఎఫ్ మూకలు వదలడం లేదు. చిత్రహింసల పాల్జేజి, చంపేస్తున్నారు. ఎలాగోలా తప్పించుకుని కాలి నడకన కనీసం 36 వేల మంది జనం అక్కడికి 70 కిలోమీటర్ల దూరంలోని టవిలా పట్టణానికి చేరుకున్నట్లు సమాచారం. 48 గంటల వ్యవధిలోనే 15 వేల మంది నగరం వీడినట్లు అంచనా.

ఇప్పటికే అక్కడ గూడుకోల్పోయిన వారు 6.50 లక్షలమంది ఉన్నట్లు అంచనా. ఖననం చేసే వారు లేకపోవడంతో ఎల్-ఫషెర్ నగరంలో ఎక్కడ చూసినా మృతదేహాలే పడి ఉన్నాయని ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. అక్కడ భయానక వాతావరణం నెలకొందన్నారు. కట్టుబట్టలతోనైనా తాము బయట పడటం అదృష్టమని చెప్పారు.

ఆర్ఎస్ఎఫ్ సామూహిక జననానికి పాల్పడుతోందని సూడాన్ ఆర్మీ ఆరోపిస్తోంది. ఎల్-ఫషేర్‌లో నరకానికి మించిన దారుణ పరిస్థితులున్నాయని ఐరాస మానవీయ విభాగం చీఫ్ టామ్ ఫ్లెచర్ వ్యాఖ్యానించారు. ఎల్-ఫషేర్ నగరాన్ని ఏడాదిన్నర కాలంగా ఆర్ఎస్ఎఫ్ దిగ్బంధించింది. ఆహారం, ఇతర అత్యవసరాలు అందకుండా చేసింది. సూడాన్ ఆర్మీ నగరం నుంచి ఉపసంహరించుకోవడంతో రెచ్చిపోతోంది.

## ప్రియుడితో కొత్త జీవితంలోకి..
# పెళ్లి ఫొటో వైరల్

తెలుగు సీరియల్స్‌లో మనమ్మాయిలు చాలా తక్కువగా కనిపిస్తుంటారు. అలాంటిది 10కి పైగా సీరియల్స్ చేసి గుర్తింపు తెచ్చుకున్న తెలుగు బ్యూడీ సాండ్రా జైచంద్రన్. 19 ఏళ్ల వయసులోనే పెళ్లి చేసుకున్న ఈమె.. తన భర్త మరో అమ్మాయితోనూ రిలేషన్‌లో ఉన్నాడని విడాకులు ఇచ్చేసింది. తర్వాత సీరియల్స్ చేసుకుంటూ బిజీ అయిపోయింది. ఈ ఏడాది ప్రియుడిని పరిచయం చేసిన ఈమె ఇప్పుడు పెళ్లి కూడా చేసుకుంది.

'కలవారి కోడలు' సీరియల్‌తో బుల్లితెర పైకి ఎంట్రీ ఇచ్చిన సాండ్రా.. 'ముద్దమందారం', 'శుభస్య శీఘ్రం'లోనూ నటించి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం 'ఆటో విజయశాంతి' సీరియల్ చేస్తోంది. అయితే కొన్నాళ్ల ముందు నుంచి 'మనసిచ్చి చూడు', 'శుభస్య శీఘ్రం' సీరియల్స్‌లో హీరోగా చేసిన మహేశ్ బాబు కాళిదాసుతో కలిసి సాండ్రా ఓ యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించింది. అలా కలిసి వీళ్లిద్దరూ వీడియోలు కూడా చేస్తూ వచ్చారు.

ఈ క్రమంలోనే సాండ్రామహేశ్ ప్రేమలో ఉన్నారా అని అంతా అనుకున్నారు. సడన్‌గా ఈ ఏడాది జూలైలో ప్రేమ విషయాన్ని బయటపెట్టారు. అందరూ అనుకుంటున్నట్లు తాము లవ్‌లో ఉన్నామని వెల్లడించారు. జీవితాంతం ఈ ప్రేమను ఇలాగే కొనసాగించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టులో నిశ్చితార్థం చేసుకోగా.. ఇప్పుడు పెళ్లితో సీరియల్ నటులు ఇద్దరూ ఒక్కటయ్యారు. కొత్త జీవితాన్ని ప్రారంభించారు. సాండ్రా.. సీరియల్స్‌తో పాటు ఆర్య, తకిట తకిట అనే తెలుగు సినిమాల్లోనూ సహాయ పాత్రలు చేసింది.



## సినిమాలో సినిమా స్టైల్ పాట..
# లిరికల్ వీడియో రిలీజ్




రామ్, భాగ్యశ్రీ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ఆంధ్రా కింగ్ తాలుకా'. నవంబర్ 28న మూవీ థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే రెండు పాటలు రాగా అవి ఆకట్టుకున్నాయి. ఇప్పుడు హీరోహీరోయిన్ల మధ్యలో తీసిన మరో మెలోడీ గీతాన్ని తాజాగా రిలీజ్ చేశారు. 'చిన్ని గుండెలోనా..' అంటూ సాగే ఈ గీతం వినసొంపుగా ఉంటూ శ్రోతల్ని అలరిస్తోంది. గత కొన్నాళ్లుగా సినిమాలైతే చేస్తున్నాడు గానీ రామ్‌కి హిట్స్ దక్కట్లేదు. ఈ క్రమంలోనే 'ఆంధ్రా కింగ్ తాలుకా'పై బోలెడన్ని ఆశలు పెట్టుకున్నాడు. మహేశ్ బాబు.పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇది ఓ ఫ్యాన్ బయోపిక్ అనే ట్యాగ్ లైన్‌తో మూవీ తీస్తున్నారు. సినిమా హీరోలు, వాళ్ల ఫ్యాన్స్ మధ్య ఉండే ఎమోషన్స్ తదితర అంశాల్ని చూపిస్తూనే మరోవైపు ప్రేమకథని ఆవిష్కరించనున్నట్లు తెలుస్తోంది.

# ఏ.ఆర్ రెహమాన్ కన్సర్ట్‌లో పెద్ది అప్‌డేట్.. బుచ్చిబాబు పోస్ట్ వైరల్

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం శ్రీలంకలో రొమాంటిక్ సాంగ్ షూటింగ్‌లో ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తించాయి. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు బుచ్చిబాబు సానా.

ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే 'ది వండర్‌మెంట్ హైదరాబాద్' మ్యూజిక్ కాన్సర్ట్‌లో 'పెద్ది' సినిమా ఫస్ట్ సింగిల్ విడుదల కాబోతుందని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలకు బలం చేకూరుస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు తాజాగా ఒక పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్‌లో నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగబోయే రెహమాన్ కన్సర్ట్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్న. ఆరోజు పెద్ది కూడా అప్‌డేట్ ఉండబోతుంది.. అప్పటివరకు వెయిట్ చేయడంటూ బుచ్చి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దీంతో పెద్ది ఫస్ట్ సింగిల్ కన్ఫర్మ్ అని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.




Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in